ఆంధ్రభూమి వివిధ వార్షికసంచిక

ఆదివారం 20-4-1975

కథకుని తిరోగమనం!

నిరంజనంపొంగిపోతున్నాడు. అతనికి అనంతానికి హద్దులేదు. గర్వపడుతున్నాడు. నిమిషంలో జే జే లు పలుకుతున్నాడు. కొంపమీద తులు జాబిలాలోక ఎక్కుతున్నాడు.

ఎరోడ్డునవెళ్ళినా...

ఆఫీసులో పనిచెసున్నా...

ఇంటికెళ్లినా...

అతనికి స్వాగత సత్కారాలు మనంగా అభిస్తున్నాయి.

ఇందుకు కారణం లేకపోలేదు సమాజోద్ధరణకు పూనుకున్న అతను ఉన్నట్టుండి ఒక ఒక తన తోటికథానిక ప్రచురణలో రచయితగా కూర్చున్నాడు.

అందులోనూ...సామాన్యమయిన కథా వస్తువుకాదు అతనెన్నుకున్నది! అత్యుదయ దృక్పథంగల ఇతివృత్తమట!

నిరుపేదల బాధలు గురించి వారు పోరాటంద్వారా సాధించిన ఘనవిజయంగురించి తోడుగా ఒక కథా ని క వ్రాసాడు.

"మోహనకృష్ణ"

ఆదివలి పాత్రలు గుడిసెల్లో జనం. వాళ్ళు నివసించే మురికి పేటనుంచి వాళ్ళను బాగా చేయుచదానికి పనిచేసిన ప్రయత్నాలను కొన్నాగెసి ఎం.ఎల్.ఎ. కమ్యూనిస్టయితె పరాజయం తప్పదన్న భయం వాళ్ల కున్నట్లు ఈ రచయితకు సిగ్గుపడినకారణంగా సహాయంతో, సి హా ర్యు తో వాళ్ళు ఎలా ఎదుర్కొని విజయం సాధించినది ఈ కథానికతో చప్పుకుంది.

దూరంలో మురికిపేటవాసులకు చదివి వినిపించి వారిమన్ననలకు పాత్రులయి అదు తోటిపెటి బూర్జువా వర్గీయులు సేతం వాపోయారు.

అలా అలా... వాసుకుపోతున్నాడు కార్మికులు, గుమాస్తాలు. సంతుళ్ళు రైతు కాళ్ళు మొత్తినవాళ్ళ గురించి.

ఇంతలో ఒకరోజు...

శీళ్ళబాధి పడలేకున్నానండి మరీనూ"

శ్రీమతి ఒకరోజు ఏర్పాటుచేసింది

'ఏంకొంప - మునిగిందు" తా ప్రీగా కూర్చీలో వాలుతూ అడిగాడు అత్యుదయ కథకుడు నిరంజనం.

"రోజూకోటి ఎతుకుపోతున్నారీ గుడిసెల్లో పిల్లలు"

నమ్మలేకపోయాడు.

"ఇవాళం పోయింది ఇంతకీ?

ఎ పు ధ్యస్టీలగిన్నతుకు పోయారు గొడుకు. మీతాచేపే ఎబ్బ వాళ్ళబాంబ వాళ్ళకాదని వెనుకేసుకొచ్చారు. ఇవాళ యాడుండి ఇంట్లో జొరబడి బంతికోసం బాబ్బా (వటూ పీరెకాస్తా చంకనెట్టుకు పోయారు తాతుమీదారేసింది"

"ఎళ్ళ పెద్దవాళ్ళకు చెప్పలా?"

"సరైంది చెపితే దొమ్మికొచ్చినసట్టో బ్బారు మీదమీదికి కాపలి సే అదగండి ఎదుగుగా దుకాణంవాణ్ణి పాపంచాడు సద్ది పంపించాడు"

"ఎవిరో...అయామయంగాఉంది"

అంటూ ఆలోచనలో పడ్డాడు.

పేదవాడు దొంగతనాలు చేయడమా? దేవాయించడమా?

గుంపుగావొచ్చి అబద్ధమాడి దొర్జన్యానికి దిగడమా?

తాను చదివిన వి వ న, అత్యుదయ సాహిత్యంలో ఎక్కడాలేదే ఇదంతా?

* * *

"ఉన్నది" ఒకమిత్రుడు జల్లగుద్దినట్టు చెప్పాడు.

"ఎక్కడుంది" ఆత్రంగా ప్రశ్నించాడు!

"నిజజీవితంలో"

సమాధానం బాగానున్నది కాని అలాంటివి వాస్తవ పేదల జీవితాలు గోల్పోయే ప్రమాదం వున్నదిగదా!

ఆపేటిబాటలు మిత్రుడు వారలోపల అలయినా ఉపయోగపడు.

"ఏమయ్యుంటాడు?"

తర్కించుకున్నారు.

"పెళ్ళగా వున్నాడు" ఒక నాలుగుడు గుల పొదుపు తుడు చెప్పాడు.

"పెళ్ళాడి"

"ఇలలో"

"అదంటే"

"అదంటే చదకాస్తలు తాడుపూడు తేసి పట్టాడు.."

గుండె ఆగినంతపనయింది.

"ఎలాపని చేశాడు? అన్న పేరుల ఎంత పోగొట్టాడు ఏమి ఎ ఎ ఎ. ఇ గురించి నోటికు సూచిస్తాడో ఇదు ప్రస్తుతం ఇదిలేకా బాళ్ళ ఎసేసిన'

బుర్రంతా ఖరాబయింది. పేపరు, దిగువ పడుగుపుతగోటులు గురించి పేపరు తున్న అంశాలు తెల్లగుడులపసాగాయి

నిజానికి కొత్త కాలాలు చోటుచేసుకుం టున్నాయి. రోజూ పేపరు చదువుతుంటే చదవడం ఎదుకన్నట్టు పెద్ద పెద్ద వార్తలు:

కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సల పథకం అమలులో డాక్టర్ల మధ్య అక్రమ పర్యాలు...కొందరిపై నేరారోపణ!...

సహకార, వ్యవసాయకూలి సిబ్బందిలో అవినీతి, కాపట్యాలు...

పిల్లలకు పాఠాలుచెప్పకుండా సంతకం సి వాళ్ళకు పాఠశాలకు పంపి స్వంత పనులు చూసుకుంటున్న పంతుళ్ళు...

పీటరు లేటుకురాని టాక్సీడ్రైవర్లు.

ప్రభుత్వ వర్క్‌షాప్ నుంచి పేలు బరీదుచేసే సామగ్రి అదృశ్యం ... కార్మికులు, వాచ్‌మన్, ఇంకా ఆఫీసు గుమాస్తాల లాలూచీ...

నగరంలో చిన్న ఇండస్ట్రీ యజమానుల తప్పుడు లెక్కలు, పన్నుఎగవేత...

ఎంతఇచ్చినా చాలదని, కోర్టుకు సరిగా రాకుండా వేదించుకు తింటున్న న్యాయవాదిపై కక్షదారుని ఫిర్యాదు...

రైలు ప్రయాణీకులపై సోర్టర్ల జబర్దస్తీ—

వ్యవసాయ కూలీలపై రైతుల దౌర్జన్యం...

పేద రైతులకు బాధుల సబ్సిడీల దుర్వినియోగం...

ప్రమోషన్ కోసం లేడీక్లర్కు అవినీతి పనులు... చిల్లరపంచే కూడా ఇవ్వని ఆర్. టి. సి. కండక్టర్లు...

బాలిక మానభంగం...పోలీసు కానిస్టేబుల్ అరెస్టు...

* * *

మొదలగునవి...

నిరంజనం ఇంటికి ఆనుకునివున్న ఖాళీస్థలం 4 చదరపుమీటర్ల ప్రాంతంలో కొత్త మురికిపేటగా తయారయింది. 50 గుడిసెలు. పెద్దపాకలు వెలిశాయి. స్థలం యజమాని ఢిల్లీలో ఉద్యోగ రీత్యావున్న అదనుచూసి వారు కొన్నిలక్షల పోదుంతా నిరుపేదలు కంటెరెకికి దూరి పైవారలు ఏర్పరచుకున్నారు. ఎటుచూసినా మురుగు నీరు...దుర్గంధం...అక్కడే హెయిఖానా ...నడవాలంటే కిళ్ళు. ముక్కుమూసుకునే పరిస్థితి.

"దూరంగా పొందియ్యా కాస్త ... లేదా మున్సిపాలిటీ వాళ్ళే దొరు కట్టించుకోండి" ఒక రోజు విజ్ఞంచేశాడు నిరంజనం సహనం గోల్పోయి, ఇంటి గుమ్మం ప్రక్కన ఖరాబుచేస్తున్న పేదలనుచూసి.

నలుగురెదుగురు పెంకుటింటి వాళ్ళు, చిన్న చిన్న దాబా ఇండ్ల వాళ్ళు మద్దతు పల్కారు.

నిరుపేదలు పెక్కింపుగా సర్వీసు చిన్న, మధ్యరకం ఇండ్లలోవుండే పెటి బూర్జువాల వంకచూస్తూ, "ఏంకంటె దొడ్లున్నాయి. మాకేడున్నాయి! మునిసిపాలిటోళ్ళు కట్టెదాకా మీదొడ్ కూలోని స్తారా?" ఘాటయిన ప్రశ్నవేశారు.

అత్యుదయ కథకుడు, పేదలపాలిట పెన్నిధి అయిన నిరంజనం, తోటి పెటి బూర్జువాలు నిరుత్తరులయారు.

ఆమధ్యనాడే మిత్రుడుదం ఉపనాయకుడు ముఖానికి కర్చీఫు పెర్కుతో ఎదురయ్యే సరికి అంతా పారిపోయారు.

"ఎవిరదివిటి..." అంగారుగా అడిగారు.

"కొట్టారు"

"ఎవరు? ఎందుకు"

"ఎందుకేంటం గేదా నీళ్ళచుక్కరావ డంలేదు. ఛస్తున్నాం హావిరిలో. పంపు దగ్గర అలగాజనం మమ్మల్ని పట్టుకోనివ్వ డం లేదు. అర్ధరాత్రిదాకా పున్నా అరవీడదు దొరుకలేదు. సెగ ఆడవాళ్ళ మీద తమ్మువేసి పెద్దయ్యడం దాకా వచ్చింది..."

ఆ సీదప ఏంజరిగిపోయిందో నిరంజనం ఊహించుకుపోతాడు.

అత్యుదయ కథలలోని రచయితలు తాలా పండి మార్క్స్, ఎంగల్స్, లెనిన్, మావో మొదలగు విప్లవ సిద్ధాంతకర్తల పుస్తకాలు ప్రచారం అని చెప్పుతూ వర్ణించిన పేదలు అమాయకులు పాపం వాళ్ళకేమీ అర్థమయ్యదు. బాలా నీతిపరులు. తప్పుడు పనులు చేసేదల్లా పిల్లు యజమాని, పంచ ఎకరాల భూస్వామి, మార్వాడి మిల్లు యజమాని, కాంట్రాక్టరు, పెద్ద వ్యాపారస్తుడు వగయిరా...

కాని...

నిజజీవితంలో వాళ్ళతో పనితగల్గడం సరిగ్గా నాకే. వాళ్ళ పేరాలు ఏలా పుడుతుయో అనుభవాల కొనులేదు. మంచి అయ పెద్ద ఉద్యోగులకు ముడుపుగా పేరు, అక్షరిచ్చి శ కిలేదు; అనుసరం చూడా లగ ప్రేదు.

ఎదురయిందిల్లా...

పైన పేర్కొనబడినవన్నీ... చదివిన పాఠాలలో మాత్రం అలా సామాన్యజనమే.

* * *

మాటాడుతూ మంచులుంటాయి ఒక రాత్రి [illegible]

[illegible] అవుతుంది. వాళ్ళతో వాళ్ళ బ్రతుకు

ఆంధ్ర-వంగ సంబంధాలు

కాకతీయ సామ్రాజ్య విప్లవమూ, సత్పురుషుల వీరోచిత పోరాటమూ, దేశప్రజల్ని విశేషంగా ఆకర్షించాయి. ఆంధ్ర, బంగాల్ ప్రజల్లో కానవచ్చిన సాంస్కృతిక ఇతివలదా అంటే కాదనే సమాధానం చెప్పాలి. ఆంధ్ర, వంగీయులమధ్య అలరారే సారూప్య సామరస్యాలు కేవలం పేరొందిన విప్లవాలకూ ఆవేశపూరిత ఆందోళనలకూ మాత్రమే పరిమితం కాలేదు. బాహ్య రాష్ట్ర, వర్ణ జాతి సంకుచిత సమస్యలకు తావు గాని అమరిమిత్రత-అంగీ వంగీయులది

హైదరాబాదులో జరిగిన మొదటి వంగ విద్యార్థి సంఘ వార్షికోత్సవ విజయ మాత్రి పార్టిమెంటరీ నియోజకవర్గం నుంచి పోటీ చేసి అఖండ విజయం పొందిన తరువాత ఓ విలేకరి ఓరు అలుగు అర్థం చేసుకోగలరా? అని అడగిన మీదట పాలన తప్పిచుని 'అపార్థం మాత్రం చేసుకోను' అన్నారట! ఆ అపార్థం చేసికోనకపోవడం రెండు జాతులమధ్య అనుబంధంగావస్తున్న నాం పదాయం!

ఆ సాంప్రదాయంలో [illegible] అనుసంధానాన్నారో హిందూ చప్పుడు కట్టిన తాపత్రయాలలో దేశాన్ని నడిపించిన గౌరవం బంగాలీకు చెందుగా స్వాతంత్ర్యా న్తరం పవిత్ర నాయకత్వ పోరాటాన్ని (తెలంగాణా రైతాంగ పోరాటం) నడిపిన ఖ్యాతి ఆంధ్రులది.

శ్రీమద్ మహా భాగవతంలో ఆంధ్రుల, వంగీయుల బంధుత్వాన్ని తెలిపే పౌరాణిక వృత్తాంతం ఒకటి వుంది. 'బలి' అనే మహా రాజుకున్న బహుమంది సంతానంలో అంగ వంగ, కళింగ, సింహళ, పుండ్ర, ఆంధ్ర కుమారులు అతి ముఖ్యులు ఈ విరోచిత సోదరులు రాజ్యాలను జయించి పరిపాలించారు. లోకి రాకపోవడం అలగుల చరిత్ర పరిరక్షణాభిరుచి లేమికి నిదర్శనం!

ఆవేశంలో, ఆలోచనలో, ఆవరణలో అంధ్రులు వంగీయులు ఒకవల పిల్లలు కావడంవల్లనే 'బంగాలీ విభజన' పండితులు వంగా ఆంధ్రలో పతిధ్వనించింది ఎందులో బెంగాల్ విభజనకు తమ తీవ్ర అసమ్మతి చూపారు. వంగీయుల ఆదిరాభిమానాలకు వ్యాపులయ్యారు.

బంకింబాయి, పంచ కడీ దత్, శరత్ బాబు, దివ్యజేం చలాల్ రాయ్ మున్నగు వంగ సాహిత్య వేత్తల ఉత్తమ గ్రంథాలన్నీ తెలుగు భాషలోనికి తర్జుమా అయాయి.

ముక్కామల వెంకటేశ్వరరావు

ఆంధ్ర, వంగీయుల మధ్యగల భావ సాటుపత్తి పల్లనే వారింతా తెలుగు రచయితల సరసనే మన గౌరవ ప్రపత్తులకు పాత్రులయ్యారు. బెంగాల్ సాహిత్య రంగంలో రవీంద్ర కవీంద్రుడు పూదినసవచ్ఛతన్యంతో తెలుగు సాహిత్యం కొంగొత్త పూదీప్తి పీబ్బుకుంది. ఆధునికాంధ్ర సాహిత్యంపై వంగ సాహిత్య ప్రభావం పడినంతగా మరే భాషా ప్రభావంపడలేదేమో! దానితో ప్రజలపలెనే ఆంధ్ర, వంగ భాషల మధ్య పురోగతి సయితం సమాంతర రేఖలలోనే సాగిందన వచ్చు రవీంద్రుని ప్రభావం రాయప్రోలు, అబ్బూరి, కృష్ణశాస్త్రి గారలపై అపారంగా పడిందనవచ్చు రాయప్రోలు శాంతినికేతన్ నివాసికాగా అబ్బూరి కలకత్తా విద్యార్థి. ఆంధ్ర దేశంలోని (వంగ) బ్రహ్మ సమాజానికి కృష్ణశాస్త్రి భక్తిగీతాలు పార్థనా గీతాలనవచ్చు. బిపిన్ చంద్రపాల్ తన ఆంధ్ర దేశ పర్యటనలో నవ యువకుల్లో రాజకీయ, మతస్వాతంత్ర్య శంఖారావం పూరించాడు. ఆ ప్రభావంలోనే విద్యార్థిగా శ్రీ కొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి తిలకించి కలకత్తా విశ్వవిద్యాలయ ఉపాధ్యాయవృత్తిలో దశాబ్దాలుగా స్థిరపడి వంగ భాషలో ఎం. ఏ. పట్టం పొందడమేగాక అనేక గంథాలను తెలుగులోనికి అనువాదం చేశారు. స్వర్గీయ కవిశేఖర శంభు ప్రసాద్ శాంతినికేతన్ విద్యార్థి 'ఆంధ్ర పత్రిక' ఓ వంగ సోదరుని పోత్సాహ, సహకారాలతో బొంబాయిలో స్థాపించబడటం ఆంధ్ర, వంగీయుల పరస్పర సోదరసంబంధాలకు ప్రబల ప్రతీక. ఉత్తర ప్రదేశ్ మాజీ గవర్నర్ డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి గురుదేవుని శిష్యునిగా శాంతినికేతన్ లో విద్యనభ్యసించి టాగోర్ గ్రంథాలను తొలి తెనుగులోని కనువదించారు. విద్యావేత్తగా ప్రసిద్ధికెక్కిన డాక్టర్ వేమూరి రామకృష్ణారావు కలకత్తా విశ్వవిద్యాలయ విద్యార్థి.

కలకత్తాలో పాతికసంవత్సరాలకు పైబడి డాక్టర్ సి. వి రామన్ పరిశోధనలుచేసిన ఇండియన్ ఎసోసియేషన్ పరిశోధనా సంస్థ పరిశోధనా సామగ్రియావత్తు విజయనగరం మహారాజావారి బహుకరణ. డాక్టర్ మూర్తి భగవంతం, డాక్టర్ మహాదేవన్ డాక్టర్ కె. రంగధామయ్య డాక్టర్ జి రామచంద్రరావు మున్నగు ప్రఖ్యాత ఆంధ్ర శాస్త్రజ్ఞులంతా ఈ పరిశోధన సంస్థలో పనిచేసిన వారే! విజ్ఞాన శాస్త్రంలో కలకత్తా విశ్వవిద్యాలయానికి పెద్ద పీఠం రావడానికి వీరంతా కారకులే.

ఇందుకూరి వీరశిలింగం, ఈశ్వర చంద్ర విద్యాసాగర్ ఇరువురూ సమకాలికులే సాంఘిక దురాచారాలను పెగ దేశంలో అరంభమయిన ఈశ్వర చంద్ర విద్యాసాగర్ విద్యా సంస్కరణలకూ, రామ మోహన్‌రాయ్ సమాజ సంస్కరణలకూ తమ ఉద్యమాల్ని పరిమితం చేసుకోగా వీరేశలింగం ఆమూలాగ్రమయిన సమాజ సంస్కరణలకు నడుం కట్టారు. తెలుగు జాతి కృతజ్ఞతతో వీరేశలింగానికి చరిత్రలో తొలి శిలావిగ్రహ ప్రతిష్ఠాపన చేసినప్పుడు దానిని ఆవిష్కరించిన వ్యక్తి ఆంధ్రుడు కాదు 'మెడరన్ రివ్యూ' సంపాదకుడు రామానంద ఛటర్జీ దానిని ఆవిష్కరించాడు! వీరేశలింగం సాహసోపేతంగా జరిపిన విధవా వివాహాలకు అచ్చదువొందిన ఈశ్వర చంద్ర విద్యాసాగర్ అంతే ముక్తంగా తన అభినందనలను పంపేడు 1940లో మిర్యాలగూడలో జరిగిన వంగీయ సాహిత్య పరిషత్తు రజతోత్సవ సభలో ప్రసంగం గావిస్తూ ఆదర్శ ప్రఫుల్ల చంద్ర రే భారత దేశంలో సాంఘిక దురాచారాలను నిర్మూలించడానికి కృషిసల్పిన వీరోచిత త్రయం రాజారామ మోహన్‌రాయ్, ఈశ్వర చంద్ర విద్యాసాగర్, కందుకూరి వీరేశలింగం గార్లకు జోహారులర్పించాడు.

ఆంధ్ర, వంగీయుల సత్సంబంధాలను ప్రవాహిక సూ తంతో ముడివేసిన మనత కూడ వీరేశలింగానిదే. ఆయన జరిపించిన డాక్టర్ ముత్యాలగోవిందరాజుల నాయుడు, సరోజినీదేవి వివాహం కులాంతర, భాషాంతర, రాష్ట్రాంతర వివాహంగా చరిత్రలో నిలుస్తుంది. హైదరాబాద్ దీర్ఘకాలం నివాసముండి ప్రముఖ విద్యావేత్త గాగణుతికెక్కిన అఘోరనాథ్ చట్టోపాధ్యాయగారూ బంధువే హైందవ గానకోకిల సరోజినీదేవి సరోజినీదేవి గారాలకూతురు కుమారి పద్మజా నాయుడు పశ్చిమబెంగాల్ గవర్నర్‌గా పని చేసిన తెలుగు పడుచు

పిఠాపురం మహారాజా వంగ సాహిత్యాభిమానంతో తమ బిడ్డలకు దరువు చెప్పేందుకు బెంగాలీ ఉపాధ్యాయులను నియమించేవారట. [illegible] రాజమండ్రిలో [illegible] కలకత్తాలో [illegible] నిలయంలో [illegible] గోదావరి [illegible]

పిఠాపురం మహారాజు [illegible] నాథ బాగోరేకు ఆతిథ్యమిచ్చి ఆప్యాయతనకారం అందించి గుడిదేవునికోసం. సేవకునుండి తన [illegible] ఎర్రగతిపాసీ పరిపాలనాధ్యక్షులు లాలూవారు బాగోరే గారి [illegible] రాజావారు ఏర్పాటు చేసిన సంగీత సభ్యులకు 'పేజాన్ పేరు పని మొగులయిన బాగోరే శాస్త్రగారిని [illegible] కవితలు పంపిం చమని అభిలాషించి [illegible] నుండి తమ జీవితాంతం శాస్త్రగారు గురుదేవుని [illegible] గురుదేవుని 'రవీంద్ర సంగీత' పై సంగమేశ్వరి శాస్త్రి విజ్ఞాన ప్రకటనలు [illegible] వుండ వుండాలి!

బళ్ళారి రాఘవాచార్యులు కలకత్తాలో తమ ఆంగ్ల నాటకాలను ప్రదర్శించి వంగీయులను దిగ్భ్రమ చెందించారు 1926లో పశ్చిమబంగ కవిరామయ. రంగపాటకు సమ్మోహితులయిన రవీంద్రనాథ టాగోర్ అయనకు 'నైటింగేల్ ఆఫ్ ఆంధ్ర' అను బిరుదు ప్రసాదించారు.

విశ్వకవి తన ఆంధ్ర పర్యటనలో, మదనపల్లి మజిలీలో భారత జాతీయ గీతం 'జనగణమన' తొలిసారిగా గానం చేశారని ఎందరికి తెలుసు! తెలుగు దేశ సౌర్వభౌమీన సహృదయత విశ్వకవిని ఆ గీతలాపనకు ప్రేరేపించి వుండవచ్చు! మహాకవి గురజాడను వంగదేశం రప్పించి స్వయంగా అతిథి సత్కారాలు చేసి సంతృప్తిపడేవారు టాగోర్

బ్రహ్మానంద ప్రభావం తరువాత రామకృష్ణ పరమహంస ప్రభావంఆంధ్రదేశంపై విస్తృతమయింది పరమహంస మహిమలను తెలిపే పెక్కు గ్రంథాలు తెలుగులో వెలువడినాయి అయినా కృష్ణాజిల్లా భీరవాడకు చెందిన చిరంతనానంద స్వామి వ్రాసిన 'రామకృష్ణ పరమహంస' శే సాహిత్య అకాడమీ బహుమతి (1959) లభించింది. ఆ తదనంతరం అరవింద తత్వాన్నీ సమగ్రంగా స్వీకరించింది ఆంధ్రదేశం.

అయితే వంగదేశం నుండి ఆంధ్రదేశం స్వీకరించడమే తప్ప సమర్పించింది ఏమీ లేదనుకోవడం పొరబాటు కాగలదు. తరతరాలుగా, అక్షరాలదిక్కులే నిత్య పూజలందుకొనే శ్రీ వేలంగిస్వామిని తెలుగు దేశం వంగ దేశానికి ప్రసాదించింది. విశ్వకవి ప్రవక్త శ్రీ వేలంగిస్వామి అంధ్రుడు. పూర్వాశ్రమంలో శివరాంగా పెరిగినఅయన క్రీ. శ. 1700లో విజయనగర ప్రాంతంలోని 'హాలియా' గ్రామ నివాసి అయిన

(మిగతా 5వ పేజీలో)

ప్రజల భాషలో పాలన

- వావిలాల గోపాల కృష్ణయ్య

మనం ఆంధ్రులం. భారతదేశంలో నడచినస్వాతంత్ర్యోద్యమంలో ఇరవైఏళ్ళకాలం మొదటి పద సంవత్సరాలలో భాషోద్యమానికి ఆంధ్రావనిలోని ప్రజలు వైతాళికులైనట్లే భారతస్వాతంత్ర్యోత్తర నంతరం భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణం సాధనలోనూ ప్రథములు అయినారు.

పరాస్వామ్యం లో ప్రజలు తమ పరిపాలనను, పోరాటనను, తమ మాతృభాషలో సాగించవలెననడం సహజం. ఈ సహజ వాంఛతోనేదాషాధార్వత్తుగ్యాలు సాగింపబడినవి.ఆంధ్రోద్యమ ఆశయాలలోఒకటిగాఉన్న ఆంధ్రవిశ్వవిద్యాలయం 1926లో యేర్పడినప్పుడు ఆ శాసనంలో ఆంధ్రవిశ్వకళా పరిషత్తు శాసనం తెలుగులోబోధన, పరీక్షల తమ ఆశయమని నిర్దేశించడం ఇందుకు నిదర్శనం. ఆశయంగా శాసనంలో నిర్దేశించడమే జరిగిందిగాని అమలు జరపడం మాత్రం జరుగలేదు

తెలుగుజిల్లాలు ఆనాటి సంయుక్త మద్రాసురాష్ట్రంలోనూ అట్లే ఆనాటి హైదరాబాదు సంస్థానంలోనూ, ఈ రెండిటి ఆనుకొనివున్న ఇతర రాష్ట్రాలలో ఆంధ్ర ప్రాంతాలున్నవి 1948లో సంయుక్త మద్రాసురాష్ట్రంలోను. 1952లో ఆనాటి హైదరాబాదు రాష్ట్రంలోను కొన్ని జిల్లాలలో కొన్నిస్థానాలలో ప్రాంతీయభాషలను అధికార భాషలుగా ప్రభుత్వాలు నిర్ణయించడం. మద్రాసు రాష్ట్రంలో తూర్పు గోదావరిజిల్లాలోనూ, హైదరాబాదు సంస్థానంలో తెలంగాణాజిల్లాలో కొన్నింటిలోనూ అమలు జరుపుటకు ప్రకటనలు జరిగినవి.

1950లో భారత రిపబ్లిక్ అవతరణ అనంతరం. 1956 అక్టోబరు ఒకటవ తేదీన ప్రథమభాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్ర అవతరించింది. 1966లో భారత దేశం అంతటినీ భాషా ప్రయుక్త రాష్ట్రాలుగా పునర్వ్యవస్థీకరణజరగడం తెలంగాణాజిల్లా లనుమినహాయించి ఆంధ్రప్రదేశ్ అవతరణ జరిగింది.

ఆ నాడు ఏర్పడిన భాషా రాష్ట్రాలు అంతకుముందు ఆయా ప్రాంతాలలో కలిసి వున్న భాషా ప్రాంతాలు తమతమభాషలను అధికార భాషలుగా నిర్ణయిం శాసనాలు చేశారు. ఆంధ్రరాష్ట్ర శాసనసభ 1956 సెప్టెంబరులో తెలుగును అధికార భాషగా అమలు జరుపవలసిన నిర్ణయం చేసింది.1956లో ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు అధికారభాషగా అమలుజరుపుటకు యేయే స్థానాలలో యేయే భాషలలో వి సరించవలెనో పరిశీలన చేయుటకు ఒక ప్రత్యేక అధికారిని నియమించడం. అంధ్ర ప్రజలలోఎక్కువ సంబంధంగల 31 భాషలలో తెలుగును అధికార భాషగా ప్రవేశపెట్టుటకు ప్రభుత్వం అంగీకరించి 1960లో ప్రకటన చేసింది ఈ ప్రయత్నానికి సహకారిగా పూనుకుటకు అనుకూల ఆంధ్ర పదజాలాన్ని ముందలి తెలుగుపదకోశాన్ని ఇంగ్లీషు మాట అను సమాహారం పేరిట [illegible]

అధికారభాషా శాసన [illegible] [illegible] 1966లో శాసనం అయింది

అంతవరకు జరిగిన పనిని సమీక్షించేందుకు ఒక సమీక్షాసంఘం నియమింప బడడం, అది రెండుసంవత్సరాలు ఆంధ్రప్రదేశ్‌లోని వివిధజిల్లాలు పర్యటించి తమ నివేదిక సమర్పించడం జరిగింది ఇందులోఇప్పటికున్న అలుకాశాస్త్రాలలో మాతృదేశాల జిల్లాస్థాయిలోనూ, రాష్ట్రస్థాయిలోనూ, పటిష్ఠమయిన పయత్నం సాగించవలెనని, శాసన మండలికకూడా పరిశీలించవలెనని. ముద్రణ లేఖనాలను ప్రైవేటు రైటర్లు, అధికంగా అయారుచేయించి అన్ని ఆఫీసులకు అందించవలెనని, టైపురైటుకూడా అమర్చి ముద్రణ సౌకర్యం పెంచవలెననీ, తెలుగు రాని సిబ్బందికి తగుశిక్షణ అవకాశాలు కలిగించవలెనని, ప్రభుత్వ ఉద్యోగాలలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తున్న పరీక్షలలో 1.2.3 గుంపులలో తెలుగుభాషకు అవకాశం ఇవ్వవలెనని తెలుగుబోధనాభాషగా చదివినవారికి ఉద్యోగాలలో ప్రాధాన్యత యినూ అవకాశాలు కలిగించవలెనని, అధికారభాష నిర్వహణకు సాధారణపరిపాలనా శాఖలో ప్రత్యేకవిభాగం ఏర్పాటుచేయవలెనని శాసనంలో ఉదహరించినఅధికారభాషాకమిషన్ను ఏర్పాటు చేయవలెనని. ఈ సమీక్షా సంఘం సూచించింది. అధికారభాషా శాసనం రెండవ వివిధ శాఖలలో వివిధ స్థాయిలలో అధికార భాషగా తెలుగును అమలు జరుపుటకు తగు ప్రకటనలు అప్పుడప్పుడు ప్రభుత్వం చేసింది.

అంతకాకుండా కేంద్రప్రభుత్వంకూడా భాషావిధానంపై పార్లమెంటుచేసిన తీర్మానాన్ని 1968 జనవరి 16వ తేదీన తమ తీర్మానంగా ప్రకటించింది.

అందులో హిందీయ భాషలగురించి ఈ విధంగా చెప్పారు.-

"121 భారత రాజ్యాంగంలోని ఎనిమిదవ అనుబంధంలో పేర్కొనబడిన భారతీయ భాషలన్నింటి సంపూర్ణ వికాసానికి నిర్దిష్ట చర్యలు తీసుకోవడం దేశయిక్కి విద్యాసాంస్కృతిక అభివృద్ధి ఆవశ్యకం కనుక హిందీతోపాటు ఇతర భారతీయభాషల సంపన్నములో ఆధునిక విజ్ఞాన ప్రసారానికి పట్టిష్ఠములైన సాధనాలయేట్లుగా వాటి సమగ్రవికాసానికి భారత ప్రభుత్వంరాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి ఒక సమగ్ర పథకాన్ని రూపొందించి అమలు జరపాలి.

4 "బి" రాజ్యాంగంలోని ఎనిమిదవ అనుబంధంలో పేర్కొనబడిన అన్ని భారతీయ భాషలు మరియు ఇంగ్లీషు, అఖిల భారతసర్వీసులలోనూ, కేంద్రఉద్యోగాలలోను నియామకాలకై ఎన్నికయేయడానికి ప్రత్యామ్నాయ బోధనాభాషగాఅనుమతింపబడాలి. దాని పదేబావిధానం ఎలా ఉండాలి. ఎంత కాలంలోజరగాలి' ఏ విధంగా జరగాలి అనే విషయాలలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సలహా గైకొని ఇది అమలు జరుపవలెను

అలాగే అధికారభాషగా గుర్తించిన తరువాత పరిపాలనా సమాచార వెయ్యిపదాలను [illegible]

అకాడమీ అవార్డు నందుకున్న

హాళేబీడు

ప్రచురించిన ప్రతులలో పన్నెండు వేల్యంతో నిరంతరం కవితారచనసాగిస్తూ కవిత్వంలో ప్రపంచ ఖ్యాతిని పొంది అదువికాంధ్రకవితా కిరణి విశ్వవ్యాప్తం చేసిన అతులకాంధ్ర విద్వత్కవులు శ్రీ అరిపిరాల విశ్వంగారు ఇటీవల ఆంధ్ర ప్రదేశ సాహిత్య అకాడమివారి "హాళేబీడు" కావ్యానికి అవార్డును ప్రకటించి సత్కరించింది. అసత్కృతినందిన కృతిని సమీక్షించుట ఈ వ్యాసోద్దేశం.

ఒకనాడు హోయసల ప్రభువుల రాజధానిగా విరాజిల్లిన కర్ణాటక రాష్ట్రంలోని ద్వారసముద్రమే ఈనాటి హాళేబీడు. హాళేబీడు దేవాలయం హరునిహర్మ్యం. అపూర్వ శిల్పకళాఖండం. అద్భుత శిల్పకళా మకుటంగా కాంచే ఈ ఆలయ శిల్పాలను దర్శించినారు అరిపిరాల విశ్వంగారు. సందర్శించిన ఆ నాలుగురోజులూ అనుభవించి పునా వారి మేను స్పందించింది. అందుకో తని ఒక ఆర్తితో వారి హృదయం ఆకర్షించింది. ఆ స్పందనమే-ఈ ఆక్రందనమే 'హాళేబీడు' గీతంగా కమనీయ కవితా పంచనడగా రూపుదిద్దుకొని పరిమళించింది.

కళాఖండాలను దర్శించి కవులు కళాఖండాలనే వెలయిస్తారుగదా!

"హాళేబీడు" శిల్పకళాఖండాలనువర్ణించే గేయాత్మక ఖండకావ్యం. ఈ కావ్యం 'నాందితో' ఆరంభమై 'హాళేబీడులోనేను' అను శీర్షికతో పూర్తిఅవుతుంది. మధ్యలో ముచ్చటగొల్పే అచ్చటి పరిసరాలను, మనమనస్తంతుల్ని మీటే మనోజ్ఞ శిల్పసౌందర్యాన్నీ వర్ణించే—"కలల కైలాసం, మట్టులు, దిశలు, కొండలు, రాతిపలకలు, కోలను, మెట్టులు, మనశ్శిఖరాలు, నంది, రంగశాలలు, రథము, వీరభద్రమూర్తి, బ్రహ్మదేవి, యక్షిణి, ఋతువులు, శిల్పి, కవి, నీడలు, విద్యోతలు" అనే కవితా శీర్షికలు కనిపించి పాఠకుల శిరములతోపాటు హృదయాలను ఊయలలూపుతాయి.

"దివ్యవాద్యధ్వనాన్నాదు రూపాలోకేకవి [illegible]"—దర్శన పర్వన శక్తులు కలవాడ కవి, ఈ రెండూ ఈ కావ్యకర్తలో ప్రస్ఫుటంగా ప్రత్యక్షమౌతున్నవి. "గీతము పాడున స్వప్నములదాటుక కదలిపోయెడ మాపులు" విశ్వంగారివి అందుకే పాడారు—'పురాణ కవి క్రమసిద్ధుల కతాలోకమును' కనగల్గినారు పతమలనుచూచి పదపరిచి రసాస్వర్యల గానంచేయగల్గినారు. గుడిని చూచి వారి ఎదవిరియగా—"సంధ్రమోహ ఎపచయి సాంధ్రమోహ ఎమయకు-శిల్పమోహ

(మిగతా 5వ పేజీలో)

1975 సంవత్సరానికి

మీకొక శుభవార్త!

LVT

SWEETS & biSCUits

ఇప్పుడు మీ పట్టణంలో

లభిస్తాయి!

LVT

లభించు చోటు:

మెస్సర్స్ జాలారాం ఏజన్సీ

15/8/112 సికింద్రాబాద్

హైదరాబాద్-500011 (ఆం. ప్ర.)

TOM & BAY LVT 5/75 E